# భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల పరిశీలన



04

వాస్తవాలు పలుకు
DD9 వార్త
TGTEL/26/A2635
తెలుగు దినపత్రిక




హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 77 | 30-07-2026 గురువారం | పేజీలు: 08 | వెల: 3/-



## తెలంగాణ భూముల లెక్కల్లో భారీ గందరగోళం..

- ధరణి తర్వాత భూముల రికార్డుల్లో అక్రమాలా?.. బయటపడుతున్న సంచలన అంశాలు
- ప్రభుత్వ భూములకు ఏమైంది?.. ధరణి రికార్డులపై పెరుగుతున్న అనుమానాలు
- భూముల లెక్కలు తేల్చే దిశగా ప్రభుత్వం.. ధరణి వ్యవహారంపై దృష్టి
- తెలంగాణ భూముల గుట్టు విప్పనున్న ధరణి విచారణ
- భూముల రికార్డుల్లో తేడాలు.. ధరణి అమలుపై ప్రశ్నల వర్షం
- ప్రభుత్వ భూములపై ఎవరి కన్ను?.. ధరణి రికార్డులపై దర్యాప్తు
- ధరణి తర్వాత భూముల మాయాజాలం?.. రికార్డుల్లో వెలుగుచూస్తున్న వ్యత్యాసాలు
- లక్షల కోట్ల ప్రభుత్వ భూములపై లెక్కల తేడా.. ధరణి కమిటీ దృష్టి
- ధరణి రికార్డులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్.. భూముల అసలు లెక్కల వేట

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణలో భూమి అంటే కేవలం మట్టి కాదు. అది లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తి. పేదల జీవనాధారం. పరిశ్రమలు, పాఠశాలలు, ఆస్పత్రులు, రహదారులు, గృహ నిర్మాణ పథకాలు, ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన భవిష్యత్ సంపద. కానీ గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో భూముల లెక్కలు చూస్తే ఒకదానితో మరొకటి సరిపోలడం లేదు. ప్రభుత్వ రికార్డుల్లో ఒక విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో మరో విస్తీర్ణం, నిషేధిత జాబితాలో ఇంకో లెక్క కనిపిస్తోంది. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన తర్వాత రికార్డుల మార్పులు, నిషేధిత భూముల విడుదల, ప్రభుత్వ భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ, నాలా మార్పిడులు, భూముల వర్గీకరణ మార్పులు, పేర్ల మార్పిడి, ఒకేరోజు వరుస లావాదేవీలు వంటి అనేక ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగతా 2లో..

> తెలంగాణలో భూములు మాయమయ్యాయి. రికార్డులు ట్యాంపరింగ్ చేశారు. రాత్రికి రాత్రే మార్చేసుకున్నారు. ఇది ఇప్పటికే 3 కమిటీలు నిగ్గు తేల్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ధరణి కమిటీ తేల్చి చెప్పింది. ఆ తర్వాత ఫోరెన్సిక్ ఆడిట్ స్పష్టం చేసింది. నిన్న మొన్నటి అధికారుల కమిటీ కూడా లెక్క తేల్చింది. గతంలోనే అక్రమాలు, అవినీతి, ఇల్లీగల్ ట్రాన్సాక్షన్స్, నాలా కన్వర్షన్లు, క్లాసిఫికేషన్ చేంజ్, పేరు మార్పిడి వంటి అనేక అంశాలు బయటికొచ్చాయి. ఇప్పుడు కొత్తగా వేసే స్పెషల్ ఎంక్వయిరీ కమిటీ(సెట్) ఏం చేస్తుందన్న ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే 3 నివేదికల మీద ఎలాంటి యాక్షన్ తీసుకున్నారో ప్రభుత్వం క్లారిటీ ఇవ్వలేదు. కానీ ఇప్పుడు నాలుగో కమిటీ వేయడం విమర్శలకు తావిస్తోంది.

# ప్రమాదంలో సింగరేణి అస్తిత్వం

## సీఎం రేవంత్, కిషన్‌రెడ్డిపై కవిత ఆరోపణలు

- మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్ వేలాన్ని తప్పుబట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు
- సింగరేణికే నేరుగా బొగ్గు బ్లాకులు కేటాయించాలని కేంద్రానికి డిమాండ్
- టీఎస్ జెన్‌కోను వేలంలో దింపడం వెనుక కుట్ర ఉందని ఆరోపణ
- బొగ్గు బ్లాకులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- సింగరేణి ప్రయోజనాలను కాపాడాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి
- వేలం ప్రక్రియ నుంచి టీఎస్ జెన్‌కోను తప్పించాలని డిమాండ్



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణకు తలమానికమైన సింగరేణి సంస్థ అస్తిత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి చర్యలు ప్రమాదంలోకి నెడుతున్నాయని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్‌ను వేలం ద్వారా కేటాయించే ప్రక్రియను తప్పుబడుతూ, వేలం నిర్వహించే బదులు నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.
సింగరేణికి నేరుగా బొగ్గు బ్లాకులు కేటాయించాలన్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మణుగూరు పీకేవోసీపీ మిగతా 2లో..



02

## హైడ్రాపై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

- బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే మాట్లాడుతున్నారు: తుమ్మల
- హైడ్రాపై బీఆర్ఎస్ విమర్శలకు మంత్రి తుమ్మల కౌంటర్
- బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను అందులో వేస్తామంటున్నారు' అంటూ ఎద్దేవా
- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వెల్లడి
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్న మంత్రి
- గాంధీభవన్ ప్రజలకు సమస్యల పరిష్కార వేదికగా మారిందని వ్యాఖ్య



## తెలంగాణకు భారీ వర్ష హెచ్చరిక

- ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షా లు
- ఇవాళ, రేపు పలు జిల్లాల్లో భారీ వర్షా లు కురిసే అవకాశం
- ఆరు జిల్లాలకు ఆరెంజ్.. 17 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
- ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణపై వాతావరణ శాఖ ప్రత్యేక దృష్టి
- హైదరాబాద్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురిసే అవకాశం

02

# ఆర్ఎస్ఎస్ వల్లే విద్యావ్యవస్థ నాశనం



**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**

లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీపేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన.. విద్యార్థుల ఆందోళనల అంశాన్ని ప్రస్తావిస్తూ ఆర్ఎస్ఎస్, మిగతా 2లో..

## లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యాఖ్యల దుమారం

- ఆ సంస్థకు చెందిన వాళ్లకే కీలక పదవులు: లోక్ సభలో రాహుల్ గాంధీ
- అందుకే విద్యను ప్రైవేటుపరం చేస్తున్నారు
- అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌పై తీవ్ర ఆరోపణలు
- :విద్యార్థుల ఆందోళనపై కేంద్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన విపక్ష నేత
- ఆర్ఎస్ఎస్‌నే విద్యార్థులకు అసలైన శత్రువంటూ రాహుల్ వ్యాఖ్యలు
- విద్యార్థులపై పోలీసుల చర్యలకు అమిత్ షా ఆదేశాలేనని ఆరోపణ
- అభ్యంతరకర పదజాలంపై భాజపా సభ్యుల తీవ్ర నిరసన

# తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

- ఢిల్లీలో కాంగ్రెస్ వరుస సమావేశాలు
- మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో కీలక చర్చలు?
- ఆగస్టు 15 తర్వాత విస్తరణకు సంకేతాలు
- రెండు మంత్రి పదవుల భర్తీపై చర్చ
- హైకమాండ్‌తో తెలంగాణ నేతల భేటీ
- కడియం-కొండా వివాదంపై అసంతృప్తి
- తుంగతుర్తి అంశంపైనా సమీక్ష
- పార్టీ క్రమశిక్షణపై హైకమాండ్ హెచ్చరిక



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

ఢిల్లీలో కాంగ్రెస్ హైకమాండ్ వరుస సమావేశాలు నిర్వహించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, పార్టీప్రభుత్వ సమన్వయం, అంతర్గత విభేదాలు వంటి కీలక అంశాలపై అధిష్ఠానం నేతలతో తెలంగాణ నాయకులు చర్చించినట్లు సమాచారం.
ఆగస్టు 15 తర్వాత తెలంగాణ మంత్రివర్గ విస్తరణ చేపట్టే అవకాశాలపై ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను భర్తీ చేసేందుకు హైకమాండ్ అనుమతి కోరాలని తెలంగాణ నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశాలకు ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ వ్యవహారాలపై మిగతా 2లో..



## ఫీజు రీయింబర్స్ మెంట్‌పై ఏపీతో పోలికా?

- ఏపీలో రూ.3 వేల కోట్లు.. తెలంగాణలో రూ.15 వేల కోట్ల బకాయిలు: అంజిరెడ్డి
- మిగిలిన రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- ఆర్. కృష్ణయ్యపై విమర్శలు మానాలి.. అభిషేక్ సింఘ్వీపై సీఎం సమాధానం చెప్పాలని ప్రశ్న
- బీసీ నాయకులను దూషించడం ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమన్న బీజేపీ ఎమ్మెల్సీ
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో ఏపీ బకాయిలతోతెలంగాణను పోల్చడం ఎందుకని, ఏపీలోరూ.3 వేల కోట్లు ఉంటే, తెలంగాణలో మాత్రం ఏకంగా రూ.15 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, మిగిలిన రూ.12కోట్ల బకాయిలను మిగతా 2లో..

# సర్ ప్రక్రియ వేగవంతం చేయండి

- కాంగ్రెస్ బీఎల్ఏలకు భట్టి ఆదేశాలు
- ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం
- బీఎల్ఏలు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన
- ప్రభుత్వ పథకాలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్యానల్ ఏర్పాటు
- ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యమన్న కాంగ్రెస్
- పార్టీ-ప్రభుత్వ సమన్వయంపై సమీక్ష

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో బుధవారం జరిగిన తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్/సర్) ప్రక్రియ, పార్టీప్రభుత్వ సమన్వయం, రానున్న ఎన్నికలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో మిగతా 2లో..



# కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు..

- నాణ్యత లోపాలతోనే బ్యారేజీలు దెబ్బతిన్నాయి
- కాళేశ్వరం నిర్మాణ లోపాలపైనే ప్రస్తుత సమస్యలు
- 23 టీఎంసీల నీరు ఉంచాల్సిన బ్యారేజీలో 10 టీఎంసీలు ఎందుకు నిల్వ చేశారని
- ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం
- నిపుణుల సాయంతో మరమ్మతులు పూర్తి చేస్తామన్న మంత్రి
- రైతులకు నీరు అందించేందుకు అన్ని అవకాశాలను పరిశీలిస్తామని హామీ
- ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లోపాల కారణంగానే ప్రస్తుతం సమస్యలు తలెత్తాయని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టును సక్రమంగా నిర్మించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. దిల్లీలో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. మిగతా 2లో..



02

# తెలంగాణకు భారీ వర్ష హెచ్చరిక

* ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
* తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు
* ఇవాళ, రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
* ఆరు జిల్లాలకు ఆరెంజ్.. 17 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
* ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణపై వాతావరణ శాఖ ప్రత్యేక దృష్టి
* హైదరాబాద్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంటూ ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.
హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.
అదే విధంగా ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతంగా ఉండటంతో పాటు ఒకటి, రెండు సందర్భాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు.

# ఆర్ఎస్ఎస్ వల్లే విద్యావ్యవస్థ నాశనం

**మొదటిపేజీ తరువాయి**



కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ ఉపయోగించిన ఓ పదంపై భాజపా సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో వాగ్వాదం చోటుచేసుకుంది. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని, వారి ఆవేదనను అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాయని రాహుల్ గాంధీ అన్నారు. పేపర్ లీక్ ఘటనలతో తీవ్ర నిరాశకు గురైన విద్యార్థులు చివరకు ఢిల్లీలో శాంతియుత నిరసనకు దిగారని చెప్పారు. అయితే వారిని రెచ్చగొట్టేలా పోలీసులు వ్యవహరించారని ఆరోపించారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులతో తాను మాట్లాడానని, ప్రభుత్వంలో ఉన్నవారు తమ బాధను పట్టించుకోవడం లేదని వారు చెప్పారని వెల్లడించారు.
విద్యా వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. చదువు ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారిందని, విద్యార్థుల చదువుల కోసం తల్లిదండ్రులు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. విద్యావ్యవస్థలో ప్రైవేటీకరణ పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ వ్యవస్థను ఆర్ఎస్ఎస్ నడిపిస్తోందని, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేవలం ప్రతీక మాత్రమేనని వ్యాఖ్యానించారు. విద్యార్థులకు అసలైన శత్రువు ఆర్ఎస్ఎస్సేనని ఆరోపిస్తూ, విశ్వవిద్యాలయాల్లో కూడా ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారినే వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తున్నారని అన్నారు.
విద్యార్థులపై పోలీసుల చర్యలను ప్రస్తావిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కూడా రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలని అమిత్ షా ఆదేశించారని ఆరోపిస్తూ, ఈ అంశంపై సభకు వచ్చి సమాధానం చెప్పే ధైర్యం హోంమంత్రికి లేదని విమర్శించారు.
రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై భాజపా సభ్యులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యార్థుల పేరుతో అధికార పక్ష సభ్యులను అవమానించేలా మాట్లాడారని ఆరోపించారు. ముఖ్యంగా అమిత్ షాపై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. అమిత్ షా పేరును ప్రస్తావిస్తూ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం కొనసాగడంతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అనంతరం స్పీకర్ జోక్యం చేసుకుని, అభ్యంతరకరంగా భావించిన కొన్ని వ్యాఖ్యలను సభా రికార్డుల నుంచి తొలగించినట్లు ప్రకటించారు.

# సర్ ప్రక్రియ వేగవంతం చేయండి

**మొదటిపేజీ తరువాయి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన సమావేశం జరిగింది.
సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లా ఇన్‌చార్జులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బీఎల్ఏలు సమర్థంగా పనిచేస్తున్నారని వారిని అభినందించారు.
టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 36 వేల మంది బీఎల్ఏలను నియమించామని తెలిపారు. ప్రస్తుతం 50 నుంచి 60 శాతం వరకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తైందని, మరో రెండు మూడు రోజుల్లో వంద శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన ఓటర్ల ఓటు హక్కును కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు.
ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దురుద్దేశంతో సాగుతోందని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల పేర్లు తొలగిపోకుండా కాపాడటమే తమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ-ప్రభుత్వ సమన్వయం, ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను మరింత సమర్థంగా చేరవేయడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు.
ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పార్టీ కార్యాచరణ, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై కూడా కాంగ్రెస్ నాయకత్వం సమీక్ష నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# ప్రమాదంలో సింగరేణి అస్తిత్వం

**మొదటిపేజీ తరువాయి**

బొగ్గు బ్లాక్‌కు వేలం నిర్వహించడం ద్వారా సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోందని కవిత విమర్శించారు.
సింగరేణి కూడా వేలంలో పాల్గొంటుందని ప్రకటించినప్పటికీ, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా టీఎస్ జెన్‌కోను కూడా వేలంలో పాల్గొనేలా ప్రయత్నాలు చేస్తోందని ఆమె ఆరోపించారు. బొగ్గు తవ్వకాల్లో వందల ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను బరిలోకి దింపడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.
జెన్‌కో పేరుతో బొగ్గు బ్లాకులను దక్కించుకుని, అనంతరం అనుభవం లేదనే పేరుతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించే కుట్రకు ప్రభుత్వం తెరతీసిందని కవిత ఆరోపించారు. కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే బొగ్గు బ్లాకులను వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణికే కేటాయించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ జెన్‌కోను వేలం ప్రక్రియ నుంచి తప్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

# హైడ్రాపై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

* బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే మాట్లాడుతున్నారు: తుమ్మల
* హైడ్రాపై బీఆర్ఎస్ విమర్శలకు మంత్రి తుమ్మల కౌంటర్
* బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను అందులో వేస్తామంటున్నారు' అంటూ ఎద్దేవా
* ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వెల్లడి
* ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్న మంత్రి
* గాంధీభవన్ ప్రజలకు సమస్యల పరిష్కార వేదికగా మారిందని వ్యాఖ్య

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

హైడ్రాపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘాటుగా స్పందించారు. బంగాళాఖాతంలో మునిగిపోయిన వారే హైడ్రాను కూడా అందులో వేస్తామని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.
మీడియాతో మాట్లాడిన తుమ్మల నాగేశ్వరరావు.. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ రాష్ట్రంలో ఇప్పటికీ 30 శాతం వర్షపాతం లోటు ఉందన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోందని, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా దీని ప్రభావం కొనసాగే అవకాశం ఉందని చెప్పారు. ఈ పరిస్థితులపై గ్రామగ్రామాన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, మెట్ట పంటలతో పాటు ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు.
గాంధీభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజా వినతుల కార్యక్రమంపైనా మంత్రి స్పందించారు. గాంధీభవన్‌ను ప్రజలు దేవాలయంగా భావించి తమ సమస్యలు చెప్పుకునేందుకు వస్తున్నారని అన్నారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలతో నేరుగా ముఖాముఖి నిర్వహించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని తుమ్మల పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో గాంధీభవన్‌కు వస్తున్నారని, ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

**మొదటిపేజీ తరువాయి**

వారు అధిష్ఠానానికి వివరించినట్లు సమాచారం. మరోవైపు తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అంశంతో పాటు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య కొనసాగుతున్న విభేదాలపైనా హైకమాండ్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. పార్టీ అంతర్గతంగా పరిష్కరించాల్సిన విషయాలను బహిరంగంగా చర్చించడం సరికాదని, అలాంటి చర్యలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని నేతలకు స్పష్టం చేసినట్లు సమాచారం.పార్టీ లైన్ దాటి బహిరంగ వ్యాఖ్యలు చేయడం సహించబోమని హైకమాండ్ హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ పనితీరు, పార్టీ వ్యవహారాలు సమన్వయంతో ముందుకు సాగాలని, నాయకులందరూ క్రమశిక్షణ పాటించాలని అధిష్ఠానం సూచించినట్లు సమాచారం.

# ఫీజు రీయింబర్స్ మెంట్‌పై
# ఏపీతో పోలికా?

**మొదటిపేజీ తరువాయి**



వెంటనే చెల్లించాలని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్లిన ఆర్. కృష్ణయ్యను ప్రశ్నిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి..తెలంగాణ నుంచి అభిషేక్ సింఘ్వీని ఎందుకు పంపారో సమాధానం చెప్పాలని కోరారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్న ఆర్. కృష్ణయ్యను, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావును దూషించడం ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమన్నారు.
మూసీ పునరుద్ధరణకు రూ. 50 వేల కోట్లు, ఫ్యూచర్ సిటీకి రూ.30 వేల కోట్లు కేటాయించడానికి ఉన్న ఉత్సాహం... పేద విద్యార్థుల చదువుల కోసం రూ.15 వేల కోట్లు కేటాయించడానికి లేదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ప్రాజెక్ట్ ల మీదే ప్రభుత్వ ధ్యాస అంతా...కానీ ఫీజు రీయింబర్స్మెంట్ రాక సర్టిఫికెట్లు అందక ఆగిపోయిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం కంటికి కనిపించడం లేదా?య అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తామని, నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి, రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పడం మోసం కాదా? అని ప్రశ్నించారు. విద్యార్థుల కోసం బీజేపీ పార్టీ పోరుబాట పట్టేసరికి ఏం చేయాలో తోచక, చేతగాక ప్రభుత్వ పెద్దలు చిల్లర మాటలతో అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. 60 లక్షల మంది విద్యార్థులకు అందాల్సిన సుమారు రూ. 15వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టు సాక్షిగా ఈ నెల 15 లోపు చెల్లిస్తామని ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, బకాయిలు రాక విద్యార్థులు సర్టిఫికేట్లు లేక, ఉద్యోగాలు వచ్చినా చేరలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలం నాటి పథకాన్ని మెరుగ్గా అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు ప్రతి నెలా రూ. 200 కోట్లు ఇస్తామన్న హామీని కూడా గాలికి వదిలేశారని విమర్శించారు. నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ పేరుతో కాలయాపన చేస్తూ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ దరఖాస్తు రుసుమును రూ. 200 నుండి రూ. 1000కి పెంచి నిరుద్యోగులపై అదనపు భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ. 1000 కోట్లు, నియోజకవర్గానికి ఒక తెలంగాణ స్టడీ సర్కిల్, 'రాజీవ్ యువ వికాసం' వంటి హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలిపోయాయని, విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు కూడా ఇవ్వలేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు.
మరొకవైపు 'హైడ్రా' పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కూల్చివేతల తీరుపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీలు ఇచ్చిన అనుమతులతో ఇళ్లు కట్టుకున్న పేదల ఇళ్లను జేసీబీలతో కూల్చివేయడం అత్యంత అన్యాయమని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాలకు బిజెపి వ్యతిరేకమని, అయితే అనుమతులు ఇచ్చిన ఎంఆర్ఓలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం పేదల ఇళ్లను కూల్చడం సరైంది కాదని స్పష్టం చేశారు. చెరువుల శిఖం భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉంటే వారికి ప్రత్యామ్నాయ భూమి లేదా పరిహారం ఇవ్వాలని, లేదా ప్రజలు భయం లేకుండా ఇళ్లు కట్టుకోవడానికి 'హైడ్రా' ముందే నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు. విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని, పేదల ఇళ్ల కూల్చివేతలు ఆపాలని, లేనిపక్షంలో బీజేపీ తరపున రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తెలంగాణ భూముల లెక్కల్లో
# భారీ గందరగోళం..

**మొదటిపేజీ తరువాయి**



ధరణి కమిటీని నియమించింది. అనంతరం ఫోరెన్సిక్ ఆడిట్, ఐఏఎస్ అధికారుల కమిటీ పరిశీలనలు జరిగాయి. తాజాగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందం'సెట్' ఏర్పాటు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అయితే ప్రధాన ప్రశ్న మాత్రం అలాగే మిగిలింది. ఎన్ని కమిటీలు వేశారు అన్నది కాదు.. ఎన్ని ఎకరాలు తిరిగి స్వాధీనం చేసుకున్నారు? ఎన్ని అక్రమ పట్టాలు రద్దు చేశారు? ఎంతమందిపై కేసులు నమోదు చేశారు?

**తెలంగాణలో మొత్తం భూమి ఎంత?**

తెలంగాణ రాష్ట్ర మొత్తం భౌగోళిక విస్తీర్ణం సుమారు 1,12,077 చదరపు కిలోమీటర్లు. దీన్ని ఎకరాల్లోకి మార్చితే దాదాపు 2.77 కోట్ల ఎకరాలు, అంటే సుమారు 276.95 లక్షల ఎకరాలు అవుతుంది. ఈ మొత్తం భూమిలో వ్యవసాయ భూములు, అడవులు, ప్రభుత్వ బంజరు భూములు, గుట్టలు, చెరువులు, వాగులు, నివాస ప్రాంతాలు, పరిశ్రమలు, రహదారులు, రైల్వేలు తదితర వర్గాలు ఉన్నాయి.అయితే రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ భూమి ఎంత? అందులో రెవెన్యూ శాఖ ఆధీనంలో ఎంత? అటవీ భూమి ఎంత? దేవాదాయ, వక్ఫ్, భూదాన్, అసైన్డ్, చెరువు శిఖం, నాలా, స్థానిక సంస్థల భూములు ఎంత? వాటిలో ఆక్రమణకు గురైనది ఎంత? అనే ప్రశ్నలకు ప్రజలకు అందుబాటులో ఒకే సమగ్ర, నవీకరించిన అధికారిక లెక్క కనిపించడం లేదు. వివిధ శాఖలు తమ పరిధిలోని భూములను వేర్వేరు రిజిస్టర్లలో నిర్వహిస్తున్నాయి. అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణకు గురైన మొత్తం భూమి ఎంత అనే విషయంపై ఒకే సంఖ్య ప్రకటించడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదు. ప్రభుత్వం జిల్లా, మండలం, గ్రామం, సర్వే నంబర్ వారీగా వివరాలను బహిర్గతం చేసినప్పుడే వాస్తవ చిత్రం బయటపడుతుంది.

**2.31 లక్షల ఎకరాల లెక్కలో కీలక సందేహం**

2014లో పారిశ్రామిక అవసరాల కోసం భూముల వివరాలు సేకరించినప్పుడు రాష్ట్రంలో సాగుకు పనికిరాని ప్రభుత్వ భూమి 17,78,026 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారని చెబుతున్నారు. 2024 నాటికి మొత్తం ప్రభుత్వ భూమి 15,46,975 ఎకరాలు మాత్రమే ఉందని మరో లెక్కను చూపుతున్నారు. ఈ రెండు సంఖ్యల మధ్య వ్యత్యాసం 2,31,051 ఎకరాలు. దీన్నే పదేళ్లలో మాయమైన ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్నారు.కానీ ఇక్కడ ఒక కీలకమైన గణాంకపరమైన సమస్య ఉంది.
2014 లెక్కను 'సాగుకు పనికిరాని ప్రభుత్వ భూమి'గా పేర్కొంటుండగా, 2024 లెక్కను 'మొత్తం ప్రభుత్వ భూమి'గా పేర్కొంటున్నారు. రెండు వేర్వేరు వర్గాల గణాంకాలను నేరుగా పోల్చితే తప్పుదోవ పట్టించే అవకాశం ఉంటుంది. అందువల్ల 2.31 లక్షల ఎకరాలు నిజంగానే ఆక్రమణకు గురయ్యాయని నిర్ధారించాలంటే ప్రభుత్వం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి: 2014, 2024 లెక్కలు ఒకే నిర్వచనం, ఒకే భూ వర్గీకరణ ఆధారంగా రూపొందించారా?జిల్లాల పునర్వ్యవస్థీకరణ వల్ల రికార్డుల్లో మార్పులు జరిగాయా?ప్రభుత్వ సంస్థలకు బదలాయించిన భూములు ఎంత? ప్రాజెక్టులు, రహదారులు, గృహ నిర్మాణం, పరిశ్రమలకు కేటాయించిన భూమి ఎంత?పట్టా భూమిగా మార్చినది ఎంత? కోర్టు వివాదాల్లో ఉన్న భూమి ఎంత?అక్రమంగా ప్రైవేటు వ్యక్తుల పేర్లకు మారిన భూమి ఎంత? ఈ వివరాలు లేకుండా మొత్తం వ్యత్యాసాన్ని 'ఆక్రమణ'గా నిర్ధారించడం తొందరపాటు అవుతుంది. అయితే ఇంత భారీ తేడా కనిపించడం మాత్రం సమగ్ర దర్యాప్తు అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.

**ధరణి ఫోరెన్సిక్ ఆడిట్‌లో 22 వేల అనుమానాస్పద లావాదేవీలు**

2020 అక్టోబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు ధరణి పోర్టల్‌లో జరిగిన సుమారు ఎనిమిది లక్షల లావాదేవీలను పరిశీలించగా దాదాపు 22 వేల అనుమానాస్పద అంశాలు గుర్తించినట్లు 2026 జూలైలో వార్తలు వెలువడ్డాయి. కొన్ని ప్రత్యేక మాడ్యూళ్లను దుర్వినియోగం చేసి అనధికారిక ఎంట్రీలు చేశారనే అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. ఈ అనుమానాస్పద లావాదేవీలన్నీ భూ కబ్జాలేనని వెంటనే నిర్ధారించలేం. వాటిలో సాంకేతిక తప్పులు, డేటా ఎంట్రీ లోపాలు, ద్వంద్వ రికార్డులు కూడా ఉండవచ్చు. కానీ ప్రభుత్వ, నిషేధిత, అసైన్డ్, భూదాన్, వక్ఫ్, దేవాదాయ, చెరువు భూములకు సంబంధించిన లావాదేవీలు ఉంటే వాటిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించాల్సిందే.ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి వ్యవస్థ కూడా గత సాంకేతిక నిర్మాణంపైనే ఆధారపడినందున పాత లోపాలు కొత్త వ్యవస్థలో కొనసాగాయా అనే అంశాన్ని కూడా తాజా కమిటీ పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు..

**మొదటిపేజీ తరువాయి**

బ్యారేజీలో 2 నుంచి 3 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ చేయాల్సి ఉండగా, 10 టీఎంసీల వరకు ఎందుకు నిల్వ చేశారని ప్రశ్నించారు. ఈ అంశంపై గత పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. నిపుణుల సలహాలు తీసుకుని వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులను పూర్తి చేస్తామని చెప్పారు.
రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టు మరమ్మతులతో పాటు నీటి నిర్వహణపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

# వరద నీటిలో ఉన్న బాధితులను పునరవాస కేంద్రాలకు తరలింపు

- **మోకాళ్ల లోతు నీటిలోకి వెళ్లి సహాయక చర్యలు..**
- **మానవత్వం చాటిన పోలీసు సేవలు**

**కన్నాయిగూడెం,జూలై 29 (డిడి9 వార్త)**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి గ్రామం వరద నీటిలో చిక్కుకుంది. ముప్పనపల్లి గ్రామనికి చెందిన నరెడ్ల లింగమూర్తి, చింతకుంట్ల సుమన్, కటకం ధనలక్ష్మి, పలు ఇళ్లలోకి వరద నీరు చేరాయి లోతట్టు ప్రాంతాల్లో నివసించే కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలతో కలిసి గ్రామానికి చేరుకుని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. మోకాళ్ల లోతు నీటిలోనే బాధితుల ఇళ్లకు వెళ్లి వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.బాధితుల ఇంటి సామగ్రి, నిత్యావసర వస్తువులు నీటిలో కొట్టుకుపోకుండా ట్రాక్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులను ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించి, ప్రతి కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాల రక్షణే పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యమని అన్నారు. వర్షాలు తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో



పోలీసు శాఖ ప్రజలకు అండగా ఉంటుందని, ఎలాంటి సహాయం అవసరమైనా వెంటనే అందిస్తామని తెలిపారు. కన్నాయిగూడెంలోని తుపాకులగూడెం, లక్ష్మీపురం, కన్నాయిగూడెం, ముప్పనపల్లి, బుట్టాయిగూడెం గ్రామాలలో పునరవస కేంద్రాలు ఏర్పాటు చేశారు ఇళ్లలోక నీరు రాకముందే పునరావస కేంద్రాలకు రావాలని కోరారు. కష్టకాలంలో కన్నాయిగూడెం ఎస్సై చూపిన చొరవ, మానవత్వంతో కూడిన సేవలను గ్రామస్థులు అభినందించారు.



## వర్షంలోనూ విధుల్లో ముందుండే పారిశుద్ధ్య కార్మికులకు నవ చైతన్య యువజన సంఘం అండ.

- **గుండాల గ్రామపంచాయతీ సిబ్బందికి రెయిన్ జాకెట్లు, రెయిన్ క్యాప్స్ పంపిణీ.**

**గుండాల, జూలై 29 (డి డి 9వార్త).**

గుండాల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో రెయిన్ జాకెట్లు, రెయిన్ క్యాప్స్ పంపిణీ చేశారు. వర్షాకాలంలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ప్రజలకు పారిశుద్ధ్య సేవలు అందిస్తూ తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని సంఘం ప్రతినిధులు కొనియాడారు. వర్షంలో తడుస్తూ విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రెయిన్ జాకెట్లు, రెయిన్ క్యాప్స్ అందజేసినట్లు తెలిపారు. సమాజానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి నవ చైతన్య యువజన సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా ప్రజా ప్రయోజన కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు నవ చైతన్య యువజన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి సహాయ కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నవ చైతన్య యువజన సంఘం సభ్యులు సాగర్, వినయ్, సంతోష్, వినయ్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయంలో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

- **మాగంటి సూర్యం జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ**

**భద్రాచలం టౌన్ , జూలై 29 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని షిర్డి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకూజామునే బాబా వారికి మేలుకొలుపు సేవ అనంతరం ఆలయ అర్చకులు భక్తుల సమక్షంలో పంచామృతాలతో అభిషేకించారు. భారీగా తరలివచ్చిన భక్తులు బాబా వారికి స్వయంగా పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో బాబా వారిని అలంకరించిన ఆలయ అర్చకులు స్వామివారికి నైవేద్య సమర్పణ అనంతరం హారతి సమర్పించారు. బాబా దర్శనానికి వచ్చిన భక్తులకు సహస్రనామ గోత్రనామ పూజలు నిర్వహించి బాబా వారి తీర్థప్రసాదాలను అందించారు. అలాగే భక్తులకు షిరిడి సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం వారి కుమారులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబు లు భక్తులకు అన్నదానం చేశారు. సుమారు 3000 మంది పైచిలుకు భక్తులు హాజరు కాగా 12 గంటల నుండి మూడు గంటల వరకు అన్న ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా మాగంటి సూర్యం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నూతన సంవత్సర మొదటి గురువారం బాబా భక్తులకు అన్నదానం చేయడంతో పాటు గురుపౌర్ణమి నాడు భక్తులకు అన్నప్రసాద వితరణ సుదీర్ఘకాలంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ మహాత్ర కార్యక్రమానికి కొనసాగించడంతో పాటు ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మనపల్లి ఆదినారాయణ కమిటీ సభ్యులు స్వాగతం పలుకగా, ఆలయ అర్చకులు సహస్రనామ గోత్రనామ పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాలు బహుకరించి తీర్థ ప్రసాదాలను అందించారు.



## పేద కుటుంబానికి భరోసా.. వైద్య చికిత్సకు రూ.3 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు.జూలై 29(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం కాల్వ బజార్‌కు చెందిన చెట్టి రాంబాయ్ వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షల విలువైన ఎల్ఓసీ ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం నాడు మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సకు ఇబ్బంది పడే పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని



పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం హామీ ఇచ్చారు.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బీఎస్ ఐ బృందం పరిశీలన

- **రోగుల భద్రత, సేవల నాణ్యతపై బీఎస్ఐ బృందం సమగ్ర పరిశీలన**

**భద్రాచలం , జూలై 29 (డిడి9 వార్త )**

భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐఎస్ఓ సర్టిఫికేషన్ ప్రక్రియలో భాగంగా బ్రిటిష్ స్టాండర్డ్స్ ఇన్స్‌టిట్యూషన్ బృందం బుధవారం తనిఖీలు చేపట్టింది.
డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, బీఎస్ ఐ టీమ్ హెడ్ డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ ప్రియాంక, క్వాలిటీ టీమ్ మేనేజర్ శ్రీకాంత్, ఇన్ ఛార్జ్ రాధలతో కూడిన బృందం ఆసుపత్రిలోని ఓపీ, అత్యవసర విభాగం, ఇన్ పేషెంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, ఎస్ ఎన్ సియు, డయాలసిస్, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఐఎస్ ఓ ప్రమాణాల ప్రకారం రోగుల భద్రత, ఇన్ఫెక్షన్ నియంత్రణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, మౌలిక వసతులు, పరిశుభ్రతపై ప్రత్యేకంగా మూల్యాంకనం చేశారు. అనంతరం వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడి క్వాలిటీ ప్రొటోకాల్స్ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, ఆర్ ఎం.ఓ డాక్టర్ సంతోష్, డాక్టర్ మల్లేష్, వివిధ విభాగాలధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మణుగూరు సాయిబాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..

- **వేడుకల్లో పాల్గొన్న... ఉప సర్పంచ్ గాండ్ల సురేష్.**

**మణుగూరు.జూలై 29(డి డి 9వార్త)**

గురుపౌర్ణమి సందర్భంగా బుధవారం మణుగూరు లోని శ్రీ సాయిబాబా ఆలయంలో భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుండే భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండి బాబా వారిని దర్శించుకున్నారు.గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని రంగు రంగుల పూలతో అందంగా అలంకరించారు. భక్తులు పూజలు,అర్చనలు, బాబా వారి భజనలతో సాయిబాబాను పూజించారు.అనంతరం గురువుల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా మరియు హారతి కార్యక్రమాలలో సమితిసింగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,ధర్మకర్తలు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త దోసపాటి పిచ్చేశ్వర రావు,దోసపాటి నాగేశ్వరరావు,సాయిబాబా ఆలయ సేవకులు జెట్టి సాయి,నాగేశ్వరరావు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షా లపై పోలీసుల అప్రమత్తత

- **వరద ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్రస్థాయి పరిశీలన**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 29 (డీడీ9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఆర్ఎఫ్‌సీఎల్ ప్రాంతంలోని వరద నీరు డ్రైనేజీ కాలువల ద్వారా వీర్లపల్లి గ్రామంలోకి చేరుతున్న నేపథ్యంలో అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్, ప్రజల భద్రత కోసం అవసరమైన చర్యలను అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం అధికంగా ఉన్నందున ప్రజలతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇండ్లలోకి వరద నీరు చేరే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో బాధితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ప్రజల రక్షణ కోసం పోలీసులు 24×7 అప్రమత్తంగా ఉండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. గోదావరి, మానేరు నదులు, వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టుల వద్ద వరద ప్రవాహం ఉద్ధృతంగా ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ వాటి సమీపానికి వెళ్లవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.
వర్షపు నీటితో రహదారులు జారుడుగా మారే అవకాశం ఉన్నందున వాహనదారులు పరిమిత వేగంతో అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు. అలాగే పిల్లలు, యువకులు నదులు, చెరువుల వద్ద సెల్ఫీలు దిగడం లేదా ఈత కొట్టేందుకు వెళ్లకుండా తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.
విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించేందుకు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్న కమిషనర్, అత్యవసర సహాయం అవసరమైనప్పుడు వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని లేదా సమీప పోలీసు అధికారులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- **ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత**

**భద్రాచలం టౌన్ , జూలై 29 (డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలోని కొల్లుగూడెం ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను బుధవారం జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్ పట్టుకున్నారు. త్రివేళల్లో భారీ శబ్దాలతో ట్రాక్టర్ల రాకపోకలపై అందిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించిన ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాటిపై చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు ప్రవీణ్, సుమన్, రామారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



## వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పరిస్థితులను గమనిస్తున్న ప్రజా ప్రతినిధులు.

- **వర్షా లు విస్తారంగా కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన..**

**మణుగూరు. జూలై 29(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితిసింగారం గ్రామ పంచాయతీ పరిధిలో గల వరద ప్రభావిత ప్రాంతాలైన అశోక్ నగర్,కోడిపుంజుల వాగు తదితర ప్రాంతాల్లో సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు విస్తృతంగా పర్యటించారు.సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున బుధవారం నాడు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి తమ సిబ్బందితో పరిష్కరింపచేశారు. చెత్త చెదారం పేరుకుపోయి జామ్ అయిన డ్రైనేజీలను శుభ్రం చేయించారు.రహదారులపై ఏర్పడిన గుంతలను గుర్తించి వాటిని పూడిపించారు. అలాగే పి వి కాలనీ వెళ్ళే ప్రధాన రహదారి పై నిలిచిపోయిన వర్షపు నీటిని కాలువల ద్వారా డ్రైన్ ల లోకి మళ్ళించారు. రానున్న మరో రెండు రోజులు జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసినందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటి తోపాటు, పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచుల తోపాటు గా కార్యదర్శి శ్రీకాంత్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## భద్రాద్రి కొత్తగూడెం కరువు జిల్లాగా ప్రకటించాలి

- **ఏఐపీకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్.**
- **ఆగస్టు 10న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి**

**భద్రాచలం , జూలై 29 (డిడి9 వార్త)**

వ్యవసాయ కార్మికులకు కరువు భత్యం రూ.7500 చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాటోతు కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భద్రాచలం లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. అందులో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు నెలకొందని వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయల జీవన భృతి ఇస్తానన్న హామీని కూడా నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు మూడు నుండి మండల డివిజన్ కార్యాలయాల్లో డిమాండ్ తో కూడిన వినతి పత్రాలు సమర్పించాలని ఆగస్టు 10న రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వాలని తెలిపారు. ఆగస్టు 20 తర్వాత ప్రభుత్వంపై డిమాండ్లు నెరవేర్చకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు వ్యవసాయ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాయిని రాజు, చింతకాయల సరళ, వెంకటమ్మ శాస్త్ర, బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## బిర్రం ఆధ్వర్యంలో వినాయకపురంలో గురుపౌర్ణమి సందర్భంగా మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం...

- **60 మంది యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన సేవా కార్యక్రమం**
- **సేవలో ముందుండి నడిపిస్తున్న బిర్రం తీరు యువతకు ఆదర్శంగా ఆలోచిస్తున్నాయి.**

**అశ్వరావుపేట:జూలై 29(డిడి 9వార్త)**

గురుపౌర్ణమి పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయకపురం గ్రామంలోని ఉమా చంద్ర ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనవిజయం సాధించింది. బిర్రం వెంకటేశ్వరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో 60 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు.

ఈ రక్తదాన శిబిరానికి అశ్వారావుపేట ఏరియా హాస్పిటల్ (AH) మరియు *భద్రాచలం ఏరియా హాస్పిటల్ (AH)*కు చెందిన వైద్యులు, సిబ్బంది ప్రత్యేకంగా హాజరై శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. రక్తదానం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని ముందుగా పరీక్షించి, రక్తపోటు, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మాత్రమే రక్తాన్ని సేకరించారు.

ఈ కార్యక్రమంలో డా. మౌనిక (ఎంఎస్-ఓబీజీ, ఆర్ఎంఓ), డా. గోపాలకృష్ణ (ఎంబీబీఎస్, సివిల్ అసిస్టెంట్), గణేష్ (ఎఫ్‌సీపీ), సిస్టర్ మేరీ సృజన, శిరీష (పీసీ), మహేష్ (అంబులెన్స్ డ్రైవర్), ఎడిల్టన్ దాలు (ల్యాబ్), ఎల్.టి. శ్రీనివాసరావు తదితర వైద్య సిబ్బంది శిబిరం మొత్తం దగ్గరుండి పర్యవేక్షిస్తూ రక్తదాతలకు వైద్య సేవలు అందించారు. వారి సేవలను గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

గురుపౌర్ణమి రోజున ఇంత పెద్ద ఎత్తున యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం గ్రామంలో ఆదర్శంగా నిలిచింది. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు, గర్భిణీలు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు ఈ రక్తం ప్రాణాధారంగా నిలుస్తుందని వైద్యులు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు.

అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా ఆశీస్సులు పొంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళి, గ్రామ సర్పంచ్ కొవ్వశి రాజు, లోకం సాంబశివరావు, మారుతి లక్ష్మణరావు, ఉప్పల నాగమహేశ్వరరావు, బిర్రం రాజేష్, బిర్రం ఉదయ్ కుమార్, లోకం అశ్విని, ఉప్పల సుదర్శన్‌రావు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరిగా, ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య బృందానికి, రక్తదాతలకు, యువతకు, గ్రామ ప్రజలకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "రక్తదానం - మహాదానం, మానవ సేవే మాధవ సేవ" అనే సందేశాన్ని చాటిచెప్పిన ఈ మెగా రక్తదాన శిబిరం వినాయకపురం గ్రామంలో సేవాస్ఫూర్తిని మరింత పెంపొందించిన ఆదర్శ కార్యక్రమంగా పలువురు కొనియాడారు.







# భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల పరిశీలన

- **ముంపు బాధితులకు అండగా మనాలి రాజ్ ఠాకూర్**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 29 (డీడీ9 వార్త):**

రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గోదావరిఖని పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా దుర్గానగర్, ఎన్‌టీపీసీ శాలపల్లి, న్యూ పోరట్‌పల్లి తదితర ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆమె, వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో నీటి నిల్వలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేసి, నిల్వ నీటిని వెంటనే తొలగించడంతో పాటు బాధితులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులను, ప్రజాప్రతినిధులను వెంటనే సంప్రదించాలని సూచించారు.


ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, రామగుండం నగర మేయర్, స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా దమ్మక్క సేవ యాత్ర

- **స్వామి వారికి పుష్పార్చన, నిత్యకల్యాణం నిర్వహణ**
- **హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం, సర్పంచ్,**
- **జిల్లాలోని వివిధ మండలాల నుంచి హాజరైన వందలాది మంది ఆదివాసీలు, గిరిజనులు**
- **జోరు వానలో కొనసాగిన శోభ యాత్ర**
- **ఆదివాసీ ముత్తైదువులకు సారె సమర్పణ**

**భద్రాచలం , జూలై 29 (డిడి9 వార్త)**

భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో దమ్మక్క సేవ యాత్ర ఘనంగా నిర్వహించారు. భక్త రామదాసు ఆలయాన్ని నిర్మించక ముందే అడవిలో సీతారాముల విగ్రహాలను పూజించిన అపర భక్తురాలు పోకల దమ్మక్కస్మృత్యర్థం ప్రతి ఏటా గురుపౌర్ణమి రోజున సేవ యాత్రను గత 12 ఏళ్లుగా ప్రతి ఏటా సంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవం పూర్తిగా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు మరియు వారి భాగస్వామ్యంతోనే సాగుతుంది. తొలుత రామాలయంలో మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఆలయం వెలుపల పొగడచెట్టు వద్ద దమ్మక్క విగ్రహానికి ఆలయ ప్రధాన అర్చకులు విజయరాఘవన్ ఆధ్వ్యంలో హారతి కార్యక్రమం నిర్వహించారు. అలాగే మెట్ల సమీపంలో ఉన్న వ్యాస మహర్షి విగ్రహం వద్ద పూజలు జరిపారు. అనంతరం రామాలయం నుంచి స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రచార రథంలో ఉంచి పట్టణ వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. గిరిజనుల సాంప్రదాయ కొమ్ము వాయిద్యాలు, డప్పు చప్పుళ్లతో ముందుకు సాగిన శోభ యాత్ర వీధుల్లో గిరిజన భక్తులు చేసిన సాంప్రదాయ నృత్యాలు, విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గిరిజన మహిళలు, పురుషులు వారి సాంస్కృతిక వస్త్రధారణతో తరలివచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మార్గ మధ్యంలో తూము నరసింహదాసు, భక్తరామదాసు విగ్రహాల వద్ద హారతి సమర్పించారు. అలాగే సబ్‌కలెక్టరు కార్యాలయం సమీపంలో ఉన్న దమ్మక్క విగ్రహం వద్ద భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ, దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం శోభ యాత్ర మారుతీ సదనంకు చేరుకుంది. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి గిరిజనులు అడవి నుంచి సేకరించిన రకరకాల పూలు, పండ్లను భక్తిశ్రద్ధలతో రామయ్యకు సమర్పించారు. ఆ పుష్పాలతో విశేష పుష్పార్చన సేవను వైదిక బృందం నిర్వహించారు. అలాగే భక్తుల సమక్షంలో స్వామి వారి కల్యాణం నేత్రపర్వంగా సాగింది. విశ్వక్సేనర్చాన, పుణ్యహావచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, చివరగా వేద ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం గిరిజన ముత్తైదువులకు దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు సారెను అందజేశారు. అలాగే శోభయాత్రకు హాజరైన గిరిజనులందరికి పసుపు, కుంకుమ, జాకెట్, కండువను దేవస్థానం తరపున అందజేయడంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులకు అన్నప్రసాద సౌకర్యం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 800 మంది వరకు గిరిజనులు హాజరయ్యారు. పట్టణంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల పట్ల హెచ్ఎంలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

- **భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్**

**భద్రాచలం టౌన్ , జూలై 29 (డిడి9 వార్త)**




రానున్న 36 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గిరిజన గ్రామాలలో మారుమూల ప్రాంత గిరిజనులందరూ అప్రమత్తంగా ఉండి ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించి మీ పిల్లలను వాగులు వంకల వైపు వెళ్లకుండా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గిరిజన సంక్షేమ అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరకు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గోదావరి వరదల ముంపునకు గురి అయ్యే ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన ప్రజలు, ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులను ముందస్తుగా అప్రమత్తంగా ఉంచాలని, భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి ప్రాంతాలకు వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని అన్నారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల కూడా దాటడానికి సాహసించకూడదని,తాగు నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున గిరిజనులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని కాచి వడబోసిన మంచినీటినే తాగాలని, పరిసరాల ముందు నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రసవం సమీపించిన గిరిజన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల పట్ల హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు ఎవరు వారి ఇన్‌స్టిట్యూషన్ పరిధిలోని వాగులు వంకలకు వెళ్లకుండా చూడాలని, ఇన్‌స్టిట్యూషన్లలో పరిశుభ్రత పాటించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు సోయం రాజబాబు గారి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటించిన అశ్వరావుపేట నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ...

- **బి.ఆర్.ఎస్ పార్టీ మంచి నాయకుడుని కోల్పోవడం భాధాకరం ఉప్పల...**

**అశ్వరావుపేట:జులై29(డిడి 9 వార్త)**

అశ్వరావుపేట (నియోజకవర్గం) దమ్మపేట (మండలం) కొమ్ముగుడెం (గ్రామం )లో కొన్నిరోజులు హటన్న మరణం పోంధిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ సోయం రాజబాబు గారి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటించి నివాలులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు& బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ ఉప్పల .వెంకటరమణ .అనంతరం సోయం రాజబాబు గారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపి,కుటుంబం కి బి.ఆర్.ఎస్ పార్టీ అండగ ఉంటుంధి అని, పార్టీ లో నిబద్దత తో క్రమశిక్షణ కలిగిన సోయం .రాజబాబు మరణం పార్టీకి లోటు అని వెంకటరమణ అన్నారు.ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం , సీనియర్ నాయకులు పగడాల నరేందర్.మాజీ మండల అధ్యక్షులు.దొడ్డా రమేష్,సోయం ఎర్రయ్య ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను ,కృష్ణ ,సోయం సత్యనారాయణ ,వంశీకృష్ణ,బి.ఆర్.ఎస్. పార్టీ ముఖ్య నాయకులు తధితరులు పాల్గొన్నారు..



## లక్ష్యసాధనకు క్రమశిక్షనే ఉత్తమ మార్గం..

**చర్ల, జూలై 29 (డిడి 9 వార్త)**





చర్ల మండలంలోని ఏకలవ్య పాఠశాలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి వైద్యునిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చి శాసన సభ్యునిగా ఎన్నికయ్యానని విద్యార్థులకు తెలిపారు. లక్ష్యసాధనకు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఏ.రాజు వర్మ, ఎస్సై ఆర్.నర్సి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు తాండవ రాయుడు, ముమ్మినేని అరవింద్, ఆవుల పుల్లారావు, గుండెపూడి సతీష్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్లలో నేషనల్ హైవేపై భారీకేడ్ల ఏర్పాటు

**జనగామ జూలై 29 (dd9 వార్త)బ్యూరో**

నెల్లుట్ల గ్రామంలోని నేషనల్ హైవేపై ప్రజల భద్రత కోసం శ్రీలక్ష్మి షాపింగ్ మాల్ యజమాని భోగా కైలాసం ఆధ్వర్యంలో భారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, సహకరించిన షాపింగ్ మాల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వీడీసీ చైర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక

# ఎడతెరిపిలేని భారీ వర్షా లు, అతలాకుతలమైన వెంకటాపురం ఏజెన్సీ..

- **జనజీవనం స్తంభింపు – ఉప్పొంగిన వాగులు, తెరిచిన పాలెం ప్రాజెక్టు గేట్లు..**

**జూలై 29, డిడి 9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతాన్ని గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. నిరంతర వర్షాలతో సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు ప్రమాదకర స్థాయిలో ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.


చెరువులు, కుంటలు నిండుకుండలా మారి అలుగుల ద్వారా నీరు భారీగా బయటకు పారుతోంది. సుమారు 10 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే పాలెం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండిపోవడంతో అధికారులు నాలుగు గేట్లను ఎత్తివేసి అదనపు నీటిని గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు. దీంతో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

భారీ వర్షాల ప్రభావంతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల హాజరు గణనీయంగా తగ్గింది. మరోవైపు రైతులు పొలాలకు వెళ్లలేకపోవడంతో నాట్లు, వ్యవసాయ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాగులు, వంకల సమీపంలో నివసించే వారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మాత్రమే బయటకు రావాలని, వరద ప్రవాహాలను దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు.







# తాడ్వాయి మండలం మేడారం జంపన్న వాగు ప్రాంతంలో ప్రత్యేక పరిశీలన దృష్టి



- **భారీ వర్షా ల నేపథ్యంలో ప్రజలకు హెచ్చరిక**

**తాడ్వాయి మండలం డిడి9 వార్త రిపోర్టర్**

భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు మరియు లోతట్టు ప్రాంతాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలి. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలువలు లేదా రహదారులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించరాదు.

తల్లిదండ్రులు తమ పిల్లలను వరద నీటి ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులు, పశువుల కాపరులు వర్షం మరియు పిడుగులు పడుతున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షిత ప్రదేశాల్లో ఆశ్రయం పొందాలి.వాహనదారులు భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో, ముఖ్యంగా రాత్రి వేళల్లో, అత్యంత అప్రమత్తంగా ప్రయాణించాలి. రహదారుల పరిస్థితిని తెలుసుకున్న తర్వాత మాత్రమే ప్రయాణాలు చేపట్టాలి. ఎక్కడైనా రహదారులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, వరద నీరు చేరడం లేదా రహదారులపై నీరు ప్రవహించడం వంటి పరిస్థితులు ఎదురైతే, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ వారికి పూర్తి సహకారం అందించాలి.

ములుగు జిల్లా పోలీసు సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాలు, వాగులు, ప్రధాన రహదారులు మరియు వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రజలందరూ పోలీసు శాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను పాటిస్తూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఎన్. రవీందర్
సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (SDPO),
ములుగు

# మేడారంలోని రోడ్లపై వర్షపు నీటిని జెసిబి సాయంతో తొలగించిన ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి అక్క

- **ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్న సూచన మేరకు**

**తాడ్వాయి మండలం డిడి9 వార్త రిపోర్టర్**

ములుగు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో పలు విధుల్లో రోడ్లపై వర్షపు నీరు చేరి సమ్మక్క సారక్క దర్శనానికి వచ్చి వెళ్ళే భక్తుల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి స్థానికంగా ఉండే జేసీబీ సాయంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్లపై చేరిన వరద నీటిని తొలగించారు

రానున్న రోజుల్లో వర్షాలు ఎక్కువ పడే అవకాశం ఉన్నందున మేడారం సమ్మక్క సారక్క దర్శనానికి వచ్చే భక్తులు వాతావరణాన్ని గమనించి రావాలని సూచించారువారి వెంట తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, ఇర్ప సునిల్ దొర,మేడారం సర్పంచ్ పిరిల భారతి వెంకన్న,సీనియర్ నాయకులు పులి సంపత్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రత్యేక పూజలతో గురు పౌర్ణమి వేడుకలు

- **బోనకల్ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆధ్యాత్మిక శోభ**
- **అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**బోనకల్,జూలై 29,(డీడీ9 వార్త):**

గురు పౌర్ణమి సందర్భంగా బోనకల్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి శ్రీ షిరిడి సాయిబాబాను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.తాగునీరు,క్యూలైన్లు, విశ్రాంతి సదుపాయాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన భక్తులు, సేవాదారులు, పోలీసు సిబ్బందికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# భారీ వర్షా లు ఉన్నాయి కాబట్టి ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి

- **సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ విజ్ఞప్తి**

**తాడ్వాయి మండలం డిడి9 వార్త రిపోర్టర్**



వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం ములుగు జిల్లాలో రాబోయే మూడు రోజులపాటు భారీ వర్షాలు నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముంది కాబట్టి ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ అన్నారు ఈరోజు మేడారంలో ప్రెస్ నోట్ విడుదల చేస్తూ వాగులు, వంకలు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు మరియు వరద ప్రవాహాలు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిది వర్షాలు పడే సమయంలో చెట్లవద్ద మరియు స్థంబాల వద్ద నిలబడవద్దు ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుంది కావున జాగ్రత్తగా ఉండండి రైతులు తమ పంటలు, వ్యవసాయ పరికరాలు, రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి తల్లితండ్రులు చిన్నారులను నేటి ప్రవాహాల దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్త పడాలి అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు

# సదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం.

**డిడి9 వార్త గుడిహత్నూర్:**

మండల కేంద్రంలోని ప్రజాపరిషత్తు సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి జె .సునీత అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు వివిధ శాఖల అధికారులు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గ్రామాల అభివృద్ధి తాగునీటి, సరఫరా రహదారుల మరమ్మత్తులు విద్య, వైద్యం వ్యవసాయం ఉపాధి హామీ పనులు పారిశుద్ధం సంక్షేమ పథకాల అమలు తదితరి అంశాలపై సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ లు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా అధికారులు వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్ధవంతంగా అందించాలని అధికారులు సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇంతియాజ్,ఎంఆర్ఓ కవిత రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి భగత్ రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు ఆడే శీలా, రాథోడ్ ప్రతాప్ , ఇమ్రాన్ పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలి

- **సీపీ పి.సాయి చైతన్య**

**నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో గౌరవంగా వ్యవహరిస్తూ, ప్రజలకు పారదర్శకమైన, స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా నడుచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపునిచ్చారు. బుధవారం నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన వార్షిక తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న సీపీకి అధికారులు గౌరవ వందనం సమర్పించగా, ఆయన వందనాన్ని స్వీకరించి ఆవరణలో ఒక మొక్క నాటారు. అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలు, కిట్ ఆర్టికల్స్, భద్రతా పరికరాలు, ఆయుధాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ మరియు రిసెప్షన్ సెంటర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుని ఓర్పుతో పలకరించి వారి సమస్యలను విని వెంటనే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు అత్యవసర సహాయం కోసం వచ్చేవారి ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసుల దర్యాప్తులో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల త్వరిత పరిష్కారానికి ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించుకోవాలని ఆదేశించారు. దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్‌లో అమలవుతున్న 5ఎస్ విధానం, రౌడీషీటర్లపై పర్యవేక్షణ మరియు బీట్ డ్యూటీ వ్యవస్థపై పలు సూచనలు చేశారు.

అలాగే, సులభంగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల బారినపడి సైబర్ మోసగాళ్ల చేతిలో చిక్కుకుని అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై పాఠశాలలు, కళాశాలలు మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని, విలేజ్ పోలీస్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరిస్తూ సమాచారాన్ని ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. ప్రధాన రహదారులపై నిఘా పటిష్టం చేయడంతో పాటు రోజూ కూడళ్లలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేపట్టాలన్నారు. సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిన సీపీ, పోలీసులు 24/7 హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని, ప్రతి ఆరు నెలలకోసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, నిబంధనలు పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్ యాదవ్, సీసీఆర్‌బీ ఏసీపీ గురు నాయుడు, నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్‌ఓ సిహెచ్. శ్రీనివాస్, ఎస్ఐలు ఎమ్.డి. షరీఫ్, ఎ. ఆనంద్ సాగర్, ఎ. మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మేడారం బాట పట్టిన కార్పొరేటర్లు..!! రామగుండం రాజకీయాల్లో కొత్త చర్చ

- **ఆధ్యాత్మిక యాత్రా..? రాజకీయ సంకేతమా..?**
- **కౌన్సిల్ సమావేశానికి గైర్హాజరు.. ఇప్పుడు సామూహికంగా మేడారం పర్యటన**
- **మేయర్, ఎమ్మెల్యే వర్గాల మధ్య మళ్లీ విభేదాలా..? రాజకీయ వర్గాల్లో గుసగుసలు**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 29 (డీడీ9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు సామూహికంగా మేడారం సమ్మక్కసారలమ్మలను దర్శించేందుకు వెళ్లడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇది కేవలం ఆధ్యాత్మిక పర్యటన మాత్రమేనా? లేక అధికార పార్టీలో నెలకొన్న అంతర్గత పరిణామాలకు సంకేతమా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

ఇటీవల కార్పొరేటర్ల వెయిటింగ్ హాల్ అంశంపై నెలకొన్న వివాదం అనంతరం హైదరాబాద్‌లో నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి పలువురు కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. ఆ వెంటనే వారంతా కలిసి మేడారం పర్యటనకు వెళ్లడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

మేయర్ వ్యవహార శైలిపై కార్పొరేటర్లు పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారా? లేదా ఎమ్మెల్యే నాయకత్వంపై కూడా అసంతృప్తి ఉందా? లేక ఇది కేవలం యాదృచ్ఛికంగా జరిగిన ఆధ్యాత్మిక యాత్రేనా? అనే చర్చ జోరుగా సాగుతోంది.గతంలో మేయర్, ఎమ్మెల్యే మధ్య చోటుచేసుకున్న విభేదాల పరిస్థితి మరోసారి పునరావృతమవుతుందా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు ఎమ్మెల్యే వర్గం, ప్రతిపక్షం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో మేయర్ వర్గం కనిపించకపోవడం కూడా రాజకీయ విశ్లేషణలకు తావిస్తోంది. అయితే ఈ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ నేతలు లేదా సంబంధిత ప్రజా ప్రతినిధుల నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో మేడారం పర్యటన చుట్టూ రాజకీయ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి



# భారీ వర్షా లు నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- **ఎంపీ ధర్మపురి అర్వింద్**

**నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**



జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కోరారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటున్న ఆయన, చరవాణి ద్వారా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వర్షాల పరిస్థితిపై సమీక్షించారు. మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్య, విద్యుత్, వాటర్ సప్లై, ఆర్‌అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ సహా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎంపీ సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల బలహీనమైన కట్టలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినందున అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర వస్తువులు, స్వచ్ఛమైన తాగునీరు, తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎంపీ అర్వింద్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.

# అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టుల నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయి

- **జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న**

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29(డిడి9 వార్త):**

మహిళా శిశు సంక్షేమ శాఖలో భర్తీ చేయనున్న అంగన్వాడీ టీచర్, అంగన్వాడీ ఆయా పోస్టుల నియామకాలకు సంబంధించి నిర్వహిస్తున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న బుధవారం ఎల్లారెడ్డి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పరిశీలించారు.

ఈ సందర్భంగా వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలించిన ఆమె, సంబంధిత సీడీపీవోకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, నిబంధనలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తు, ప్రతి సర్టిఫికెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్, అంగన్వాడీ ఆయా పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, మహిళా శిశు సంక్షేమ శాఖ మార్గదర్శకాల ప్రకారమే ప్రతి అభ్యర్థి సర్టిఫికెట్‌ను పరిశీలిస్తున్నామని చెప్పారు.జిల్లాలోని ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 95 అంగన్వాడీ టీచర్ పోస్టులు, 95 అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.నియామకాల విషయంలో అభ్యర్థులు ఎలాంటి మధ్యవర్తులను నమ్మవద్దని ఆమె సూచించారు.నియామకాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా తప్పుడు హామీలు ఇచ్చినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత సీడీపీవో కార్యాలయాన్ని నేరుగా సంప్రదించాలని, శాఖ సిబ్బంది అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు.అలాగే సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలు, ఇతర వివరాలను గ్రామాల్లో చాటింపు, స్థానిక సమాచార వ్యవస్థలు మరియు ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా అభ్యర్థులకు విస్తృతంగా తెలియజేస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న పేర్కొన్నారు.





## బాన్సువాడలో కార్డన్ సెర్చ్.. 13 బైక్‌లు, ఒక ఆటో స్వాధీనం

**బాన్సువాడ, జూలై 29(డీడీ9 వార్త):**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం బాన్సువాడ మండలం తాడుకోలు గ్రామంలోని రాజారాం దుబ్బా ప్రాంతంలో భారీ ఎత్తున కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో మొత్తం 140 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.పోలీసులు 112 మోటార్‌సైకిళ్లు, 5 కార్లు, 18 ఆటోలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.సరైన వాహన ధ్రువపత్రాలు లేని 13 మోటార్‌సైకిళ్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే పత్రాలతోనే వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు రోడ్డు భద్రతా నిబంధనలు, ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాల నుంచి రక్షణ మార్గాలు, గంజాయి నిర్మూలన, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ డీఎస్పీతో పాటు బాన్సువాడ డివిజన్ సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసుల ఈ ప్రత్యేక తనిఖీలతో తాడుకోలు గ్రామంలో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టమయ్యాయి.

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 100%పూర్తి

- **బీఎల్ఏ లకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అభినందనలు**

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29 (డీడీ9 వార్త):**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ హాజరై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం విజయవంతంగా పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించిన బూత్ లెవల్ ఏజెంట్లును ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ప్రత్యేకంగా అభినందించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా బిఎల్ఏలు నిబద్ధతతో పనిచేయడం వల్ల ఈ ప్రక్రియ విజయవంతమైందని కొనియాడారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా అత్యంత కీలకమని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన ప్రతి బీఎల్ఏ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇదే అంకితభావంతో భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ శ్రీమతి ధనలక్ష్మి, నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ శ్రీ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్లు, బీఎల్లుఏ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురుపౌర్ణమి సందర్భంగా నెమ్లి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

**బాన్సువాడ, జూలై 29(డిడి9 వార్త):**

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి నసురుల్లాబాద్ మండలంలోని నెమ్లి గ్రామంలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సాయిబాబా వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, సకాలంలో వర్షాలు కురిసి తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కొంతసేపు గడిపిన పోచారం శ్రీనివాసరెడ్డి గురుపౌర్ణమి ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## నిర్దేశిత గడువులో ఎస్ఐఆర్ పూర్తి

- **కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రశంసలు**

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29(డిడి9 వార్త):**

ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ల ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులు, సిబ్బందిని అభినందించారు.నియోజకవర్గంలో మొత్తం 2,28,503 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,06,220 మంది (90.25 శాతం) ఈఎఫ్ఎస్ డిజిటైజేషన్ పూర్తయింది. మిగిలిన 22,283 మంది (9.75 శాతం) ఓటర్లకు సంబంధించిన ఫారమ్‌లు అందుబాటులో లేకపోవడంతో వాటిని అన్‌కలెక్టెడ్ ఫార్మ్స్ నమోదు చేసి, మొత్తం ఓటర్ల వివరాల ప్రక్రియను 100 శాతం పూర్తి చేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నిర్దేశిత గడువులో లక్ష్యాన్ని పూర్తిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ విజయానికి కృషి చేసిన ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, బీఎల్‌వోలు,సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఇదే స్ఫూర్తితో ఎన్నికల ప్రక్రియలో నాణ్యత, పారదర్శకతను కొనసాగిస్తూ భవిష్యత్‌లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## స్కానింగ్ కేంద్రాలపై జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రత్యేక నిఘా

- **డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ**

**నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**

జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రాజశ్రీ హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆమె అధ్యక్షతన పీసీపీఎన్డీటీ జిల్లా సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ... అధికారులు స్కానింగ్ కేంద్రాలను పరిశీలించే సమయంలో ఒక్కో కేంద్రంలో 10కి మించకుండా ఫారంఎఫ్ పత్రాలను క్షుణ్ణంగా ధృవీకరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి స్కానింగ్ కేంద్రం తమ వద్ద ఉన్న యంత్రాల వివరాలతో కూడిన నివేదికలను ప్రతినెలా తప్పనిసరిగా సమర్పించాలన్నారు. స్కానింగ్ కోసం వచ్చే గర్భిణుల వద్ద పూర్తి వివరాలు మరియు ఆబ్‌స్టెట్రిక్ ఫార్ములా నమోదై ఉన్న రెఫరల్ స్లిప్ ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. సరైన రెఫరల్ లేని వారికి స్కానింగ్ చేయకూడదని, ఒకవేళ పరిశీలిస్తే వారి ఆధార్ నంబర్‌తో సహా పూర్తి వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలోని వెయిటింగ్ హాల్, స్కానింగ్ రూమ్‌లలో 'లింగ నిర్ధారణ పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం' అనే సమాచారాన్ని 3 భాషల్లో స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పీసీపీఎన్డీటీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను రిసెప్షన్ లోనే ప్రదర్శించాలన్నారు. అధికారుల నుంచి ఎలాంటి ఎన్‌వోసీ అనుమతులు లేకుండా స్కానింగ్ యంత్రాలను ఒక చోటు నుంచి మరొక చోటుకు మార్చడానికి వీలులేదని స్పష్టం చేశారు. సమాజంలో పెరిగిపోతున్న లింగ వివక్షకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. కాగా, ఈ సమావేశంలో కొత్తగా 3 స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు, మరో 5 కేంద్రాల రెన్యూవల్ దరఖాస్తులకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దీపక్ రాథోడ్, గైనకాలజిస్ట్ డాక్టర్ హిందూ, రేడియాలజిస్ట్ డాక్టర్ నిఖిత, పీఓ డాక్టర్ శిఖర్, ఐ/సి పీఓ డాక్టర్ సుప్రియ, డీఆర్‌డీఏ ప్రతినిధి ప్రసాద్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ విధు, డాక్టర్ రవీందర్, డాక్టర్ సికందర్, ఎన్జీవో ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తేజుగోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## నీటి నిల్వలతోనే భవిష్యత్తుకు భరోసా

- **జలసిరి సదస్సులో ఏఈ ప్రశాంత్**

**నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**

భూగర్భ జలమట్టాలను పెంచి రాబోయే తరాలకు నీటి ఎద్దడి లేకుండా చూడటమే 'జలసిరి' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని హౌసింగ్ ఏఈ ప్రశాంత్ తెలిపారు. ముప్కాల్ మండలంలోని నాగంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగాధర్ అధ్యక్షతన బుధవారం 'జలసిరి' కార్యక్రమంపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ ప్రశాంత్ మాట్లాడుతూ.. వర్షపు నీరు వృథాగా పోకుండా ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు, కాంపౌండ్లు నిర్మించుకోవాలని, ఎండిపోతున్న బోరు బావుల రీఛార్జ్ పద్ధతులను పాటించాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేయడం ద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి కొరతను అధిగమించవచ్చని వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామాన్ని జల సమృద్ధిగా మార్చేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో పరిసరాల పరిశుభ్రత పెరగడమే కాకుండా, ఊరిలో నీటి మట్టం గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుల ఆకస్మిక జిల్లా పర్యటన

- **సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక సమీక్ష**
- **వైద్యాధికారులకు కీలక ఆదేశాలు**

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29(డిడి9 వార్త):**

జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ముందస్తు సంసిద్ధత చర్యలు మరియు ఇతర ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించేందుకు రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ సంచాలకులు డా. రవీందర్ నాయక్ బుధవారం కామారెడ్డి జిల్లాను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన రోగులు, ప్రజలను నేరుగా కలుసుకుని వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, వైద్యాధికారి డా. ఏమీమాను అభినందించారు.తదనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లాలోని వైద్యాధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, వ్యాధుల పర్యవేక్షణ, అవసరమైన మందులు మరియు వైద్య సదుపాయాల సిద్ధతపై సమగ్రంగా సమీక్షించారు. సీజనల్ వ్యాధుల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర సంచాలకులు అధికారులను ఆదేశించారు. వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే స్పందిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. రాజు, డా. వెంకటస్వామి, డా. రోహిత్, డా. ప్రదీప్, డా. నర్సింగ్ చౌహాన్, ఏఎంఓ శ్రీనివాస్ రెడ్డి, డెమో మహేందర్ రెడ్డి, హెచ్ఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పడగల్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**



గ్రామంలో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ట్రాన్స్‌కో ఏఈ యశ్వంత్ బుధవారం క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన చేపట్టారు. వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రమాదకరంగా మారిన, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే లోవోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు కొత్తగా ఏర్పాటు చేయనున్న ట్రాన్స్‌ఫార్మర్ల కోసం అనువైన స్థలాలను స్థానిక నాయకులతో కలిసి గుర్తించారు. అనంతరం ఏఈ మాట్లాడుతూ.. దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి, త్వరలోనే నూతన ట్రాన్స్‌ఫార్మర్ల పనులను పూర్తి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ నరేందర్, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యుత్ శాఖ లైన్‌మెన్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలు కట్టుదిట్టంగా అమలు చేయాలి

- **కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29(డిడి9 వార్త):**

జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

బుధవారం రాష్ట్ర ఆహార నియంత్రణాధికారి వి. ఆనంద రావు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలు, తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారుల వెంట ఉన్న ధాబాలు, హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతపై విస్తృత తనిఖీలు నిర్వహించి కల్తీ ఆహారాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. అలాగే రెసిడెన్షియల్ హాస్టళ్లు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, మధ్యాహ్న భోజన వంటశాలల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి విద్యార్థులకు సురక్షితమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అన్ని ఆహార సంస్థల్లో వంటశాలల పరిశుభ్రత, సురక్షితమైన తాగునీటి అందుబాటు, ముడి ఆహార పదార్థాల సరైన నిల్వ, చీడపీడల నియంత్రణతో పాటు ఎఫ్ఎస్ఎస్ఏఐ (FSSAI) నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఆహార నిర్వహణలో పనిచేసే సిబ్బంది ఆరోగ్య ధృవపత్రాలు కలిగి ఉండటంతో పాటు గ్లౌజులు, ఏప్రాన్లు ధరించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ప్రతి రెస్టారెంట్, హోటల్‌లో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, ఆహార భద్రత సూచనలు, ధరల జాబితాను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించిన కలెక్టర్, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.రాష్ట్ర ఆహార నియంత్రణాధికారి వి. ఆనంద రావు మాట్లాడుతూ, జిల్లాలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో నిజామాబాద్ గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ టి. సునీత, కామారెడ్డి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి. విక్రమ్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ సేనా రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా కుపిర్యాల రామచందర్ నియామకం

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**



అంబేద్కర్ సేనా వరల్డ్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, నిజామాబాద్ జిల్లా కన్వీనర్‌తో పాటు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామానికి చెందిన కుపిర్యాల రామచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ఆల్ ఇండియా సెక్రటరీ రెడ్డిమల్ల శ్రీనివాస్ అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన అంబేద్కర్ సేనా ఆల్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజీవ్ మీనన్, ఆల్ ఇండియా సెక్రటరీ రెడ్డిమల్ల శ్రీనివాస్, కేంద్రీయ కమిటీకి రామచందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బాధ్యతాయుతంగా పనిచేస్తూ బహుజన వర్గాల హక్కుల సాధనకు, సమాజ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకం ఒక సంవత్సరం పాటు అమలులో ఉంటుందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. కుపిర్యాల రామచందర్ నియామకం పట్ల స్థానిక నాయకులు, గ్రామస్థులు, దళిత బహుజన సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## కామారెడ్డి జిల్లా ప్రజలు భారీ వర్షాలు, మెరుపుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- **కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**
- **ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధం.. 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు.. వరద ప్రాంతాలకు వెళ్లొద్దని సూచన**

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29(డిడి9 వార్త):**



జిల్లాలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు, ఈదురుగాలులు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. వరద నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని, నదులు, వాగులు, చెరువులు, కాలువల సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపోయిన విద్యుత్ తీగల వద్ద నిలవకూడదని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని సూచించారు. కలుషిత నీరు, ఆహారం తీసుకోకుండా ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, 24 గంటల పాటు పనిచేసే జిల్లా నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని కలెక్టర్ తెలిపారు. ఆర్‌అండ్‌బీ, పోలీసు, పంచాయతీరాజ్ శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని, గొర్రెల కాపరులు, పశుపోషకులు తమ పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే గ్రామ, మండల అధికారులకు లేదా జిల్లా నియంత్రణ కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు.అత్యవసర సంప్రదింపు నంబర్లు:
జిల్లా నియంత్రణ కేంద్రం: 8468220069
పోలీస్ కంట్రోల్ రూమ్: 100
అగ్నిమాపక శాఖ: 101

## సాయి సన్నిధిలో మేజిస్ట్రేట్ ప్రత్యేక పూజలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజారులు ప్రత్యేక పూజలు, దివ్య మంగళ హారతులు నిర్వహించారు. ఈ వేడుకల్లో బోధన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సాయి శివ పాల్గొని, సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కులకర్ణి అశోక్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## భూగర్భ జలాల పెంపే 'జలసిరి' లక్ష్యం: ఎంపీడీఓ శ్రీనివాస్

**నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**

భూగర్భ జలమట్టాలను పెంచి భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడడమే 'జలసిరి' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. బాల్కొండ మండలంలోని కిసాన్ గ్రామ పంచాయతీలో 'జలసిరి' కార్యక్రమంపై బుధవారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణను ఆకాంక్షిస్తూ రూపొందించిన వాల్ పోస్టర్లను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షపు నీటిని సంరక్షించడంలో గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం, పొలాల్లో ఫామ్ పాండ్లు, ఊర కుంటల నిర్వహణ మరియు ఎండిపోతున్న బోరు బావుల రీఛార్జ్ పద్ధతుల ద్వారా భూగర్భ జలాలను సమృద్ధిగా పెంచుకోవచ్చని వివరించారు. వర్షాకాలంలో కురిసే ప్రతి నీటి చుక్కను నేలలోకి ఇంకింపజేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడమే కాకుండా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని సులువుగా దాటవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ గ్రామ సర్పంచ్ రామ్ రాజ్ గౌడ్, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆగస్టు 3లోగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ డిజిటలైజేషన్ పూర్తి చేయాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29(డిడి9 వార్త):**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న గృహ గణన (ఎన్యూమరేషన్) దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 3, 2026 నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై పలు కీలక సూచనలు చేశారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్లు ఉండేలా అవసరమైన చోట పోలింగ్ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించాలని, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఓటర్ల నమోదు, గృహ గణన దరఖాస్తుల పరిశీలన, డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ వంటి అన్ని కార్యక్రమాలను నిర్దేశించిన కాలపట్టిక ప్రకారం పూర్తి చేసి, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మ్యాపింగ్ చేసిన సమాచారం ఆధారంగా గృహ గణన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. నిర్ణయించిన గడువులోగా వంద శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్, ఎన్నికల శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.








## గురువుల ఆశీస్సులే సమాజానికి మార్గదర్శకం

**నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్పల్లి మండల కేంద్రంలో 'భోగ్ బండార్' కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక తపస్వి రామారావు మహారాజ్ విగ్రహ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా ముందుగా మహారాజ్ విగ్రహానికి పూజారులు ప్రత్యేక పూజలు, దివ్య మంగళ హారతులు నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులు, భక్తుల సమక్షంలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక మార్గాన్ని చూపే గురువుల దివ్య ఆశీస్సులు సమాజ పురోగతికి ఎంతో మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహనీయులు చూపిన ధర్మ మార్గంలో పయనిస్తూ నైతిక విలువలతో జీవించాలని పిలుపునిచ్చారు. భక్తిపరవశం మధ్య సాగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంగయ్య నాయక్, గౌరవ అధ్యక్షుడు లాల్సింగ్ నాయక్, దత్తు నాయక్, రవి నాయక్, గోపీచంద్, సామ్య నాయక్, గోవింద్, రవి, సతీష్, పూజారి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పర్యటనలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష

- **రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు: డా. రవీందర్ నాయక్**

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29(డిడి9):**



తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ఆన్‌లైన్ ద్వారా సమావేశమై ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, లక్ష్యాల సాధన, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు.సమీక్షలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్య కార్యక్రమం, సార్వత్రిక టీకాల కార్యక్రమం, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ, కుటుంబ నియంత్రణ కార్యక్రమం, అంధత్వ నివారణ, మానసిక ఆరోగ్య కార్యక్రమం, పొగాకు నియంత్రణ కార్యక్రమం, వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, కుష్ఠు మరియు ఫైలేరియా నియంత్రణ కార్యక్రమాలతో పాటు ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ వైద్య సంస్థల ద్వారా ప్రజలకు నాణ్యమైన, సకాలంలో, సమగ్ర వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణుల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, శిశువులకు పూర్తి స్థాయిలో టీకాలు వేయడం, అసంక్రమిత వ్యాధుల గుర్తింపు పరీక్షలు, క్షయవ్యాధి బాధితులను త్వరగా గుర్తించడం, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణ చర్యలు, ఆరోగ్య గణాంకాల నాణ్యత, నివేదికల సమర్పణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, ఆరోగ్య సిబ్బంది పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి జిల్లా కార్యక్రమాల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో సంచాలకులు ఇచ్చిన సూచనలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి కార్యక్రమానికి సంబంధించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ప్రతి కార్యక్రమ అధికారి తమ శాఖల పురోగతి, సాధించిన విజయాలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పూర్తి చేసి, క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు సంపూర్ణంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి, జిల్లా కార్యక్రమాల అధికారులు, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లూ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించిన రిపుల్స్ లర్నింగ్ పాఠశాల

**బాన్సువాడ, జూలై 29(డిడి9 వార్త):**

బాన్సువాడ పట్టణంలోని రిపుల్స్ లర్నింగ్ పాఠశాలలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రీప్రైమరీ విద్యార్థులతో బ్లూ కలర్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులకు నీలం రంగు ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు, వివిధ రంగులను గుర్తించే నైపుణ్యాన్ని పెంపొందించడం, చిన్ననాటి నుంచే పరిశీలనాత్మక మరియు విశ్లేషణాత్మక ఆలోచనా విధానాన్ని అలవర్చే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నీలం రంగు దుస్తులు ధరించి ఆకట్టుకోగా, ఉపాధ్యాయులు కూడా అదే రంగు వస్త్రాలు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. తరగతి గదులను నీలం రంగు బెలూన్లు, బొమ్మలు మరియు అలంకరణ సామగ్రితో అందంగా అలంకరించారు. పిల్లలు పాటలు, ఆటలు, వివిధ కార్యకలాపాల ద్వారా బ్లూ కలర్‌కు సంబంధించిన అంశాలను ఆనందంగా నేర్చుకున్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజాబాబు, ఉపాధ్యాయులు ఎల్.పీ., ఈ.టి. రంజిత్, రాజు, సునంద, నవిత, స్వప్న, శ్వేత, రుక్మిణి, రూప తదితరులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు విద్యాభ్యాసాన్ని ఆనందదాయకంగా మార్చిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.





# అనాథ చిన్నారులకు ఆధార్ కార్డులు

- **జిల్లా కలెక్టర్ రాజర్షి షా చొరవతో సమస్యకు పరిష్కారం**
- **ముఖ్య పాత్ర పోషించిన సామాజిక కార్యకర్త ఆడే జైపాల్**

**డిడి9 వార్త గుడిహత్నూర్ :**
తల్లిదండ్రులు మరణించడంతో అనాథలుగా మారిన లటపటే గాయత్రి, లటపటే ఉజ్వల్లకు ఎట్టకేలకు ఆధార్ కార్డులు జారీ అయ్యాయి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా చొరవతో పాటు సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆడే జైపాల్ చేసిన కృషి ఫలితంగా చిన్నారుల సమస్యకు పరిష్కారం లభించింది. లటపటే మారుతి, లటపటే కీర్తి మరణించిన అనంతరం చిన్నారులు తమ తాత లటపటే జగన్నాథ్ సంరక్షణలో ఉంటున్నారు. అయితే ఆధార్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు ఒకటిన్నర సంవత్సరంగా వారి తాత సంబంధిత కార్యాలయాలు, అధికారులు, ప్రజాప్రతినిధులను ఆశ్రయించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు.
ఈ విషయాన్ని తెలుసుకున్న సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ ఆశావహ జెడ్పీటీసీ అభ్యర్థి ఆడే జైపాల్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన పత్రాల ప్రక్రియను వేగవంతం చేసి ఆధార్ నమోదు పూర్తి చేయడంతో చిన్నారులకు ఆధార్ కార్డులు అందజేశారు.
ఆధార్ కార్డులు అందుకోవడంతో చిన్నారులు, వారి తాత లటపటే జగన్నాథ్ ఆనందం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి సహకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సంబంధిత అధికారులు, అలాగే కృషి చేసిన ఆడే జైపాల్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆడే జైపాల్ మాట్లాడుతూ, అనాధ చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు, సహకరించిన అధికారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తన వంతు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం


- **గడువులోగా ఓటరు నమోదు పూర్తి చేయాలి**
- **ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**
కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బిఎల్ఏలకు సూచించారు. బోధన్ పట్టణంలోని లయన్స్ ఆడిటోరియం భవనంలో పీసీసీ డెలిగేట్ గంగా శంకర్ అధ్యక్షతన బిఎల్ఏలు, పార్టీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్ జిల్లా కోఆర్డినేటర్ శేఖర్ గౌడ్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలాల వారీగా ఎస్ఐఆర్ నమోదు పురోగతిని సుదర్శన్ రెడ్డి క్షుణ్ణంగా సమీక్షించారు. గ్రామాల్లో, పట్టణంలోని వార్డులలో బిఎల్ఏలు ఇంటింటికీ తిరిగి, ఇంకా నమోదు చేసుకోని అర్హులను గుర్తించి వారి వివరాలను నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నమోదు ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని తెలపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ప్రతిరోజూ నమోదు పురోగతిపై సూపర్‌వైజర్లు సమీక్ష నిర్వహించాలని స్పష్టం చేశారు. సవరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసిన బిఎల్ఏలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు దాము, నాగేశ్వర్ రావు, పులి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# సాలూరలో భారీ వర్షానికి కుప్పకూలిన ఇల్లు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**
సాలూర మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఏళ్ల హన్మాండ్లు ఇల్లు ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ప్రమాదాన్ని ముందే గుర్తించిన కుటుంబ సభ్యులు అప్రమత్తమై బయటకు పరుగులు తీయడంతో ఎనిమిది మంది ప్రాణాపాయం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఇంట్లోని నిత్యావసర వస్తువులు, ఇతర సామగ్రి పూర్తిగా దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. ఉన్నట్టుండి నివాసం కోల్పోయిన తమను ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# బీర్కూర్‌లో గురుపౌర్ణమి సందర్భంగా గురుస్వాములకు ఘన సన్మానం

**బాన్సువాడ, జూలై 29(డిడి9 వార్త):**
కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ హనుమాన్ ఆలయంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గురుస్వాములకు ఘన సన్మాన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగె ధర్మతేజ, మండల యువ నాయకులు మియాపూర్ శశికాంత్, అయ్యప్ప మాల ధరించిన శిష్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గురుస్వాములకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, శిష్యుని జీవితానికి సరైన దిశానిర్దేశం చేసే మహోన్నత వ్యక్తి గురువేనని వక్తలు పేర్కొన్నారు. గురుపౌర్ణమి రోజున గురువులను సత్కరించడం ద్వారా వారి సేవలను గుర్తించి కృతజ్ఞతలు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అయ్యప్ప దీక్షలో గురుస్వాముల పాత్ర ఎంతో కీలకమని, శిష్యులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ నియమనిష్ఠలు, భక్తి, క్రమశిక్షణ, సేవాభావం అలవర్చడంలో వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా గురుస్వాములు గుడికొండ లింగం, కొర్రి సుధాకర్ యాదవ్, గుడికొండ సుభాష్, కొర్రి అశోక్ యాదవ్, కొట్టూరి ప్రవీణ్ గుప్తా, కాదేపురం గంగన్న, ముత్యంగారి ప్రభాకర్ గౌడ్ లను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.సన్మానం అనంతరం గురుస్వామి గుడికొండ లింగం మాట్లాడుతూ, గురుపౌర్ణమి వంటి పవిత్రమైన రోజున ఈ విధంగా సన్మానం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ గౌరవం తమకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా అయ్యప్ప స్వామి సేవలో మరింత అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. గురువులను గౌరవించడం భారతీయ సంప్రదాయంలో ఒక విశిష్టమైన సంస్కృతి అని, గురువు ఆశీస్సులతోనే జీవితంలో విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ అరిగె ధర్మతేజ మాట్లాడుతూ, సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో గురుస్వాములు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు.యువత మంచి మార్గంలో నడవాలంటే గురువుల మార్గదర్శనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మండల యువ నాయకులు మియాపూర్ శశికాంత్ మాట్లాడుతూ, గురుపౌర్ణమి సందర్భంగా గురుస్వాములను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇటువంటి కార్యక్రమాలు యువతలో భక్తి, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కందకుర్తి సంతోష్ గుప్తా, గన్నారం శివరాజ్, కొర్రి గంగాధర్ యాదవ్, మేకల నరేష్, బొగడమీది శ్యామ్, విఠల్ యాదవ్, పోతుల వెంకటేష్, కొర్రి శివ యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, మేకల రాజు, దౌల్తాపురం భీమప్ప, బాలకృష్ణ, ఇరాస్ సాయిలు యాదవ్, కిష్టయ్య యాదవ్, సింగని విఠల్, సంజీవ్ తదితరులు పాల్గొని గురుస్వాములకు శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తుల జై అయ్యప్ప నినాదాల మధ్య కార్యక్రమం భక్తిపూర్వకంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# పేద విద్యార్థినులకు రోటరీ సంస్థల చేయూత అభినందనీయం

- **ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి**

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**
గ్రామీణ ప్రాంత పేద విద్యార్థినుల ఉన్నత చదువులకు ప్రయాణ ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో రోటరీ సంస్థల ఆధ్వర్యంలో 325 మంది అర్హులైన బాలికలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. బోధన్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు స్వయంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి రోటరీ క్లబ్ ముందుకు వచ్చి చేయూతనందించడం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ప్రభుత్వానికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు ఇలా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని అందించినట్లయితే సమాజం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఉచిత సైకిళ్ల పంపిణీ వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థినులు సమయానికి, సురక్షితంగా పాఠశాలలకు చేరుకుని చదువులో మరింత రాణించడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ ట్రస్ట్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ ఆర్థిక సహకారాన్ని అందించగా.. రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ బోధన్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్‌టీఎన్ ఉదయ్ సుధీర్ పిలానీ, బోధన్ రోటరీ క్లబ్ సభ్యులు విద్యాసాగర్, అల్లే రమేష్, కళ్యాణ్, శివలతో పాటు పలువురు రోటరీ ప్రతినిధులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# గురువుల ఆశీస్సులతో ప్రజాసేవలో ముందుకు సాగుతాం: ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 29(డిడి9 వార్త):**
గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం బిచ్కుందలోని శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం సంస్థాన మఠంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పరమపూజ్య శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామి వారిని దర్శించుకుని వారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా మహాస్వామి వారు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌లను ఆశీర్వదించి ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రార్థనలు చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, గురువుల బోధనలు వ్యక్తిత్వ వికాసానికి, సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, గురుపౌర్ణమి ఆధ్యాత్మిక విలువలను స్మరించుకునే పవిత్రమైన సందర్భంగా పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గురువుల ఆశీస్సులతో సన్మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ మఠ నిర్వాహకులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# ఆపద సమయంలో ఆపద్బాంధవుల్లా నిలవాలి

- **ఆపద మిత్ర వలంటీర్లకు ఉపకరణాల కిట్లు పంపిణీ**
- **అదనపు కలెక్టర్ భుజంగరావు**

**నిజామాబాద్ జిల్లా, జూలై 29 (డీడీ9 వార్త) :**
విపత్తులు సంభవించిన సమయాల్లో ఆపద మిత్ర వలంటీర్లు తక్షణమే స్పందిస్తూ సహాయక చర్యలు చేపట్టాలని నిజామాబాద్ అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సూచించారు. నిజామాబాద్ కలెక్టరేట్‌లో బుధవారం ఆపద మిత్ర వలంటీర్లకు 14 రకాల ఉపకరణాలతో కూడిన ప్రత్యేక కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలను పూర్తిగా నిలువరించడం ఎవరికీ సాధ్యం కాకపోయినప్పటికీ, ముందస్తు సన్నద్ధతతో ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ఇప్పటికే వలంటీర్లకు నిపుణుల ద్వారా పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని, క్షేత్రస్థాయిలో బాధితులకు సమర్థవంతంగా సేవలు అందించి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వలంటీర్లకు పంపిణీ చేసిన 14 రకాల పరికరాలతో కూడిన కిట్‌ను అత్యవసర సమయాల్లో ఏ విధంగా వినియోగించాలో ఎస్డీఆర్ఎఫ్ అధికారులు ప్రత్యక్షంగా వివరించారు. విపత్తు వేళల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాథమిక చికిత్స పద్ధతులు, సీపీఆర్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడాన్ని అదృష్టంగా భావించాలని జిల్లా రెవెన్యూ అధికారి గీత పేర్కొన్నారు. ఆపద మిత్ర నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సాయన్న మాట్లాడుతూ, ప్రభుత్వం వలంటీర్లకు ఉచిత శిక్షణ అందించడంతో పాటు గుర్తింపు కార్డులు, పరికరాల కిట్లు మరియు బీమా సదుపాయం కల్పించిందని గుర్తు చేశారు. వలంటీర్లు ఈ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డీసెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, అగ్నిమాపక శాఖ, 7వ పోలీస్ బెటాలియన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంసీహెచ్ బాన్సువాడలో రెండో రోజూ వైద్య సిబ్బంది నిరసన

- **సస్పెండ్ అయిన నర్సులపై చర్యలు ఉపసంహరించుకోవాలి**
- **తొలగించిన మత్తు వైద్యుడిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్**

**బాన్సువాడ, జూలై 29(డిడి9 వార్త):**
బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రి (ఎంసీహెచ్)లో సస్పెండ్ అయిన ఇద్దరు నర్సులకు మద్దతుగా వైద్యులు, పారామెడికల్ సిబ్బంది చేపట్టిన నిరసన రెండో రోజూ కొనసాగింది. ఆసుపత్రి ఎదుట నిర్వహించిన ఆందోళనలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా డాక్టర్లు శ్రీలత, ప్రకాష్ మాట్లాడుతూ, బాలింతల కేసు విషయంలో ఇద్దరు నర్సులను సస్పెండ్ చేయడంతో పాటు మత్తు వైద్యుడిని విధుల నుంచి తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. సిబ్బంది వల్ల ఏదైనా తప్పిదం జరిగితే ముందుగా మెమో జారీ చేసి వివరణ కోరాల్సి ఉంటుందని, నేరుగా సస్పెన్షన్ లేదా తొలగింపు చర్యలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు.ఇలాంటి చర్యలతో వైద్య సిబ్బంది మనోధైర్యం దెబ్బతింటుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంపైనా ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి పరిసర మండలాల నుంచి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నందున, వైద్య సిబ్బంది నిరంతరం సేవలు అందిస్తున్నారని చెప్పారు.ఈ అంశంపై ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. సస్పెండ్ చేసిన ఇద్దరు నర్సులపై చర్యలను వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు, విధుల నుంచి తొలగించిన మత్తు వైద్యుడిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్లు శ్రీలత, ప్రకాష్, సాయిలు, ప్రవీణ్, పారామెడికల్ సిబ్బంది హిమాయత్, సాగర్, హెడ్ నర్స్ అమృత తదితరులు పాల్గొన్నారు.



This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500201. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.